www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -182 శుక్రవారం13 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



కమ్యూనిస్టు దిగ్గజం

## సీతారాం ఏచూరి కన్నుమూత

- కొంతకాలంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న సీతారాం ఏచూరి
- ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన వైనం

హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి
సిపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆగస్టు 19న ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరిన సీతారాం ఏచూరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. సీతారాం ఏచూరి రాజకీయ నాయకుడిగానే కాకుండా ఆర్థిక, సామాజికవేత్తగా, కాలమిస్ట్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. 1992 నుంచి నేటి వరకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఇకపోతే 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన సంగతి తెలిసిందే. సీతారాం ఏచూరి మరణం అటు కమ్యూనిస్ట్ వర్గాల్లో, దేశ రాజకీయాల్లోనూ తీవ్ర విషాదం నింపింది. సీతారాం ఏచూరి స్వస్థలం కాకినాడ అయితే తల్లిదండ్రులు మద్రాస్‌లో స్థిరపడటంతో అక్కడ జన్మించారు.12 ఆగస్టు 1952న సోమేశ్వర సోమయాజుల ఏచూరి, కల్పకం దంపతులకు జన్మించారు. సీతారాం ఏచూరి చిన్నతనంలోనే రాజకీయాల్లోకి ప్రవేశించి అంచలంచెలుగా ఎదిగారు.

## ప్రభుత్వాన్ని కూల్చుతామంటేనే ఫిరాయింపులు

- చేసిందంతా చేసి ఇప్పుడు నీతులు చెబుతారా?
- మా ప్రభుత్వాన్ని మూడునెలల్లో కూల్చేస్తామన్నారు
- అయినా ఆ వ్యవహారంపై నో కామెంట్
- కోర్టులు, స్పీకర్ చూసుకుంటారు
- పీఏసీ చైర్మన్ పదవి విపక్షానికే ఇచ్చాం
- 2018లో బలమున్నా మాకివ్వలేదేం
- కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరం
- కేసీఆర్ కుటుంబం క్షమాపణ చెప్పాలి
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్‌చాట్



ఢిల్లీ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
ఫిరాయింపుల పై ఎలాంటి ఆదేశాలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికే మంచిదని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామంటేనే ఈ ఫిరాయింపులు మొదలయ్యాయని రేవంత్ తెలిపారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ), చై ర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని ఆయన చె ప్పుకొచ్చారు. అసెంబ్లీ చివరిరోజు బిఆర్ఎస్ స భ్యుల సంఖ్యను ప్రకటించినప్పుడు, ఆ పార్టీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని సిఎం ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో పీఏసీ పదవి కాంగ్రెస్‌కు కాకుండా ఎంఐఎంకు ఇచ్చారని ఆ యన చెప్పారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే 2019 నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ పీఏసీ చైర్మన్‌గా ఎలా ఉంటారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎంఐఎంకు ఎలా ఇచ్చారు.. ఎ లా ఇస్తారు..? అంటూ సిఎం రేవంత్ వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీ పర్యటన లో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి విలేకరులతో జరిగి న చిట్‌చాట్‌లో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మ రోవైపు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బ్రతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వద్దా..!? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కెసిఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

మిగతాది 2లో...







## ఫిరాయింపులపై రగడ

- భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే గాంధీ
- చొచ్చుకువెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు
- రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లతో దాడి గాంధీ అరెస్ట్..
- సాయంత్రం ఇంటికి తరలించిన పోలీసులు భారాస నేతల అరెస్టుతో ఉద్రిక్తత
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు యత్నిస్తున్నఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఆయన అనుచరులు

2లో.

## వరద నష్టాన్ని కేంద్రానికి నివేదిస్తాం



ఖమ్మం సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
భారీ వర్షాలు, వరద విధ్వంసాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించామని, ఆ రోజు జరిగిన విలయం కళ్ళకు కట్టినట్లు అర్థం అ వుతుందని, జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయక త్వం వహించిన కల్నల్ కే.పి. సింగ్ తెలిపారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం రెండో రోజు గురువారం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృ త్వంలో

మిగతాది 2లో...

## హామీలను ఎగ్గొట్టడమే ప్రజా పాలనకు గీటురాయా?

:బండి సంజయ్



2లో.

## పెట్రోలు, డీజిల్ ధరల తగ్గింపు?



హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
త్వరలో పెట్రోలు, డీజిల్ ధరల తగ్గింపు శుభవార్త వినే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పడిపోయిన నేపథ్యంలో భారత్‌లో ఇంధన ధరలను తగ్గింపు అంశంపై ప్రభుత్వం సమీక్షిస్తోంది. గురువారం పెట్రోలియం మంత్రిత్వశాఖ కార్యదర్శి పంకజ్ జైన్ మాట్లాడుతూ, గ్లోబల్ మార్కెట్లో ముడి చమురు ధరల క్షీణత ఇలాగే కొనసాగినట్లయితే పెట్రోలు ధరల తగ్గింపు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ అంశంపై దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసిలు) తమ నిర్ణయం ప్రకటిస్తాయని అన్నారు. దేశంలోని మూడు ప్రభుత్వ చమురు కంపెనీలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసిఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పిసిఎల్) భారత్ పెట్రోలియం (బిపిసిఎల్) డీజిల్, పెట్రోల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను రిటైల్ చేస్తాయి. ఈ ప్రభుత్వ చమురు సంస్థలు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర ప్రకారం, ప్రతి 15 రోజులకు ఒకసారి డీజిల్, పెట్రోల్ ధరలను సమీక్షిస్తాయి.ప్రభుత్వం మరోసారి డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించవచ్చని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న తరుణంలో ప్రభుత్వం తొలిసారిగా స్పందించింది. పెట్రోల్ ధరలలో చివరి కోత 2024 మార్చి 14న జరిగింది. అప్పట్లో డీజిల్, పెట్రోల్ ధరలు లీటరుకు రూ.2-2 తగ్గాయి. అంటే డీజిల్, పెట్రోల్ ధరలను చివరిసారి తగ్గించి 6 నెలలు కావస్తోంది, అప్పటి నుంచి ఈ రేట్లలో ఎలాంటి మార్పు లేదు. విదేశీ మార్కెట్‌లో ముడి చమురు ప్రస్తుతం మూడేళ్ల కనిష్ట స్థాయికి చేరుకుంది. గురువారం బ్రెంట్ క్రూడ్ 1.36 శాతం పెరిగి బ్యారెల్ రేటు 71.57 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్‌కు 1.43 శాతం లాభంతో 68.27 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ వారం ప్రారంభంలో మంగళవారం నాడు బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్ 70 డాలర్ల దిగువకు పడిపోయింది. డిసెంబర్ 2021 తర్వాత క్రూడ్ ఆయిల్ ధర 70 డాలర్ల దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి. డిమాండ్ తగ్గడం వల్ల గ్లోబల్ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గుతున్నట్టు తెలుస్తోంది.

## ఉత్తమ్ అధ్యక్షతన ఎస్సి,ఎస్టి వర్గీకరణపై కమిటీ



హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
ఎస్సీ వర్గీకరణపై అధ్య యనం చేసిన నివేదిక సమర్పించడానికి తెలంగాణ ప్రభు త్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీని ఏ ర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి కో-చైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ వ్య వహరించనున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపి మల్లు రవి ఉంటారు. ఎస్సి, ఎస్టి వర్గీకరణ విషయంలో ఆగస్టు 1న పంజాబ్ రాష్ట్రం, దేవేందర్ సింగ్ ఇతరుల మధ్య కేసుకు సంబం ధించి ఏడుగురు జడ్జీల సుప్రీంకోర్టు బెంచి వెల్లడించిన తీర్పును, వర్గీకరణకు సంబంధించి ముడిపడి ఉన్న ఇతర అన్ని అంశాలను ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వా నికి నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదికను పరిశీలించాక వర్గీకరణ విషయంలో ప్రభుత్వ ఓ నిర్ణయం తీసుకోనుంది.

# వరద నష్టాన్ని కేంద్రానికి నివేదిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర బృందంముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృం దం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహ కల్ప, ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయి గూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి,తనగంపాడు, ఖ మ్మం నగరంలోని ప్రకాష్ నగర్‌లలో పర్యటించి, భా రీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. ముంపు ప్రాంతాల్లో తిరు గుతూ, మున్నేరు ఉధృతిని, ప్రవాహం ఏ మేరకు వ చ్చింది. ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్ట వివరాలను ఫోటో ఎక్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు. ప్రకాశ్ నగర్ లోని మున్నేరుబ్రిడ్జిని కూడా పరిశీలిం చారు.దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోతినగర్ లో పలువురు వరద బాదిత కుటుంబాలు తమకు జరిగిన నష్టాన్ని వివరించి కన్నీ టి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం న గరపాలక సంస్థ కమీషనర్ అభిలేష్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఆర్డీవోలు జి. గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ం

## ప్రభుత్వాన్ని కూల్చుతామంటేనే
# ఫిరాయింపులు

(మొదటి పేజీ తరువాయి)

బ్రతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కెసిఆర్ కుటుంబం క్షమాపణలు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవేళ కెసిఆర్, కెటిఆర్‌లకు తెలియకుండా కౌశిక్ రెడ్డి మాట్లాడి ఉంటే పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని సిఎం డిమాండ్ చేశారు.పార్టీ ఫిరాయింపులపై ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పుపై తాజాగా ఈ తీర్పుపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. హైకోర్టు తీర్పుపై తామింకా అధ్యయనం చేయలేదన్నారు. అందుకే దానిపై ఇప్పుడే స్పందించలేనని ఆయన తెలిపారు. మా సర్కారుకు ఢోకా లేదని, మా సంఖ్యాబలం 65 అని, అందులో నుంచి ఎవరూ మారే అవకాశం ఉండకపోతే మాకే మేలని సిఎం రేవంత్ పేర్కొన్నారు. నేతలు పార్టీ ఫిరాయించకుండా చట్టం కఠినంగా ఉంటే మా ప్రభుత్వానికి ఢోకాయే ఉండదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మూడునెలల్లో తమ ప్రభుత్వాన్ని పడగొడతాం, మూడు నెలల్లో కూల్చేస్తాం అంటున్నాయి. ప్రభుత్వాన్ని పడగొడతాం అన్నది వాళ్లు, పడగొట్టే అవకాశమే లేకుండా చట్టం కఠినంగా ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నం కాదని సిఎం అన్నారు. బిఆర్ఎస్ నేతలు సైకలాజికల్ గేమ్ ఆడుతున్నారని ఎవరి కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఉండదని ఆయన చెప్పారు. ఫిరాయింపులు పూర్తి స్థాయిలో చేసింది వాళ్లే, ఇప్పుడు బిఆర్ఎస్ వాళు నీతులు చెబుతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. ముగ్గురు ఎమ్మెల్యేల వ్యవహారం కోర్టు, స్పీకర్ పరిధిలో ఉందని, దానిపై తాను కామెంట్ చేయనని ఆయన తెలిపారు. స్పీకర్ తన నిర్ణయాన్ని తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

### సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఢిల్లీ జర్నలిస్టులు

జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. సిఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయులకు ఇళు , హెల్త్ కార్డ్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# హామీలను ఎగ్గొట్టడమే ప్రజా పాలనకు గీటురాయా?:బండి సంజయ్

హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి, బిజెపి నేత బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో ఇన్నాళ్లు కొనసాగిన పాలన ప్రజా కంతక పాలన అని కాంగ్రెస్ అంగీకరించినట్లేనా? అని ప్రశ్నించారు. గురువారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్దకు వచ్చిన బండి సంజయ్ కుమార్ జిల్లా పార్టీ నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి సికింద్రాబాద్ జనరల్ బజారులోని బట్టలు, బంగారు దుకాణాల వద్దకు తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల్లో భారత్ ను కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ కి ఈ దేశంలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు. సిక్కులను ఊచకోత కోసిన చరిత్ర కాంగ్రెస్ సొంతమని, వారి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. అక్రమ నిర్మాణాలను మీరు కూలుస్తారా? మమ్ముల్ని కూల్చమంటారా? అంటూ సిఎం హెచ్చరించడం సిగ్గు చేటన్నారు. అక్రమ నిర్మాణాలని తెలిసి అధికారులు ఎట్లా అనుమతి ఇచ్చారు? వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో సభ్యత్వ నమోదులో సంచలనం సృష్టిస్తామని ఆయనన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే ప్రజా పాలనా? రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నడ్డి విరగ్గొట్టడమే ప్రజా పాలనా? ఉద్యోగులకు ఇస్తామన్న టిఎ, డిఎ, పిఆర్‌సి ఇవ్వకుండా మోసం చేయడమేనా ప్రజా పాలనా? రోడ్లమీద పసిపిల్లలను కుక్కలు పీక్కుతింటున్నా పట్టించుకోకపోవడమే ప్రజా పాలనా? ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తుంటే వాళ్ల ద్రుష్టిని మళ్లించేందుకు ఆడుతున్న హైడ్రామాయే ప్రజా పాలనా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. అక్రమ నిర్మాణాలని తెలిసి అధికారులెలా పర్మిషన్ ఇచ్చారు? రిజిస్ట్రేషన్ ఎట్లా చేశారు? బ్యాంకుల నుండి లోన్లు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే కూలుస్తారా? ప్రభుత్వ నిర్వాకంవల్లే అక్రమ నిర్మాణాలు వెలిశాయి కదా? మరి అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారో ముందు సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలపై ద్రుష్టి మళ్లించడానికి హైడ్రా పేరుతో హైడ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. . ఇప్పుడున్న కాంగ్రెస్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని, ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీయే దేశాన్ని మూడు ముక్కలు చేసిందని, రాహుల్ గాంధీ పొరపాటున అధికారంలోకి వస్తే మళ్లీ 7 ముక్కలు చేసే ప్రమాదముందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు

# పిఆర్టియు షాద్ నగర్ యూనిట్ టీచర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానం

ప్రజావినికిడి,(షాద్ నగర్):




షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా ప్రభుత్వం ఎన్నుకోవడం పట్ల పిఆర్టియు షాద్ నగర్ టీచర్స్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి నియోజకవర్గ ప్రజలకు అద్భుతమైన సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో పీఆర్టీయూ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రిటైర్డ్ జిహెచ్ఎం సురేష్ కుమార్,కొండూరుగ్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, ఆశంబాబు, బుచ్చయ్య, బాబూచంద్,బెన్నూరి రమేష్,బాల రాజు, వెంకటరమణ,సురేందర్ రెడ్డి,నాసర్ అలీ, గణేష్, నర్సిములు, రాజశేఖర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,రామ చంద్రారెడ్డి, జనార్ధన్ రెడ్డి, బ్రహ్మచారి,ప్రవీణ్ కుమార్, ఎం.రమేష్,టీకారం,లోక్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులపై రగడ

హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:

ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఎన్నిక వివాదం చీలికి చీలికి గాలి వానగా మారింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో మొదలైన వివాదం దాడుల వరకు వెళ్ళటం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ నివాసం, ఇటు కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డిల నివాసాల వద్ద గురువారం ఉదయం నుండి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాలకు దక్కాల్సిన పిఏసి చైర్మన్ పదవిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీకి ఎంపిక చేయటం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో గాంధీ తాను బీఆర్ఎస్ సభ్యుడినే అని, ప్రతిపక్ష పార్టీకే పదవీ ఇచ్చారని పేర్కొనడం తో వివాదం మొదలైంది. బీఆర్ఎస్ సభ్యులు అయితే గాంధీ ఇంటి మీద గురువారం నాడు గులాబీ జెండా ఎగురవేసి,కండువా కప్పుతానని, లేనట్లయితే చీర,గాజులు పంపుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. కొండాపూర్ కొల్లా లగ్జరీయాలో నివాసం ఉండే కౌశిక్ రెడ్డి బయటకు రాకుండా గచ్చిబౌలి పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దాంతో ఉదయం 11 గంటల వరకు వేచియున్న గాంధీ పెద్ద ఎత్తున తన అనుచరులతో కొండాపూర్‌లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి బయలుదేరడానికి సిద్ధం అవ్వగా పోలీసులు నిరాకరిస్తే, తన నియోజకవర్గంలో తనకు తిరగవద్దని ఎలా చెబుతారని వాహనాల్లో తరలివెళ్లారు. కౌశిక్ రెడ్డి నివాసం ఉండే గేటెడ్ కమ్యూనిటీ గేట్లను బద్దలు కొట్టిన అనుచరులు



లోపలికి వెళ్లి కోడిగుడ్లు, రాళ్లు, టమాటాలతో దాడికి పాల్పడ్డారు. ఇరువురు నాయకుల అనుచరుల మధ్య తోపులాట, కుర్చీలతో దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి ఇంట్లో అద్దాలు ధ్వంసం అయ్యాయి. పెద్ద ఎత్తున నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిం ది. పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశా రు. ఒక దశలో ఎమ్మెల్యే గాంధీ కౌశిక్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు ఉపక్రమించారు. పరిస్థితి విషమంగా మారుతుండటంతో గాంధీని పోలీసులు అరెస్ట్ చేసి తమ వాహనంలో గచ్చిబౌలి మీదుగా నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.పలువురు నాయకులను సైతం అరెస్ట్ చేశారు. 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### తెలంగాణ పవర్ ఏంటో చూపిస్తా : కౌశిక్

గులాబీ పార్టీ సభ్యుడని ప్రకటించిన అరికెపుడి గాంధీ ఇంటికి వెళ్లి ఇంటి మీద గులాబీ జెండా ఎగురవేసి,కండువా కప్పి, తెలంగాణ భవన్ కు కేసీఆర్ దగ్గరకు తీసుకువద్దామని అనుకున్నట్లు,కానీ పోలీసులు బయటకు వెళ్లకుండా హౌజ్ అరెస్ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.. కానీ అరికెపుడి గాంధీ తన ఇంటికి వస్తారని తెలియటంతో పూర్ణ కుంకుమ తో మంగళ హారతులు పడుతూ స్వాగతం పలుకటానికి సిద్ధంగా ఉంటే గాంధీ, అతని అనుచరులు తన ఇంటిపై రాళ్ల దాడి చేశారని ఆరోపించారు. ఇంట్లో అద్దాలు పగిలి పొగ, ఇంట్లో హార్ట్ పేషెంట్ ఉన్నారని తెలిపారు.ఆంధ్రోళ్లు దాడి చేస్తే తెలంగాణ బిడ్డలం ఉరుకుంటామా%ా%. రేపు తెలంగాణ పవర్ ఏంటో చూపిస్తా అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని పార్టీ శ్రేణులతో కలిసి రేపు గాంధీ ఇంటి మీద గులాబీ జెండా ఎగురవేస్తాం అన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడి జరిగితే అపలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని ప్రకటించి, అదే పార్టీ ఎమ్మెల్యే ఇంటి పైన ఎలా దాడి చేస్తారని ప్రశ్నించారు. అతను గాంధీ కాదని గాడ్సే అంటూ విమర్శించారు.

### కౌశిక్ రెడ్డి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే గాంధీ

కౌశిక్ రెడ్డి లాంటి వాళ్ళ వల్ల తెలంగాణ భవన్ ఎప్పుడో అపవిత్రం అయిందని పిఏసి చైర్మన్‌గా ఎన్నికైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. వ్యక్తిగత విమర్శలకు దిగితే ఉరుకోబోమన్నారు.కాంగ్రెసులో ఉండి కోవర్ట్ రాజకీయాలు చేసిన కౌశిక్ రెడ్డి విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందని, చిల్లర రాజకీయాలు చేయొద్దన్నారు. బ్రోకర్, కోవర్ట్, చీటర్,బచ్చగాడు అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.బతకటానికి వచ్చవంటూ విమర్శిస్తున్న కౌశిక్ రెడ్డి కరీంనగర్ నుండి ఇక్కడేందుకు వచ్చారంటూ ప్రశ్నించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శుక్రవారం13 సెప్టెంబర్ 2024

# ఈసీవాగులో పేరుకున్న పూడిక





- వరద నీటికి పంట పొలాలు మునక
- 198 మీటర్ల ఈసీ వాగు 20 మీటర్ల కంటే తక్కువ వెడల్పు
- వాగులో నీళ్లు పట్టక పంట పొలాల్లోకి పరుగు
- మల్కారం, అమడాపూర్, కేబి దొడ్డి,సుల్తాన్ పల్లి
- పొలాల్లో మునుగుతున్న పంటలు..
- 50 ఏండ్ల లో ఒక్కసారి కూడా పూడిక తీయలే -కే బీ దొడ్డి గ్రామస్తులు..
- పట్టించుకోని అధికారులు



ప్రజావినికిడి (శంషాబాద్):సెప్టెంబర్ 12,

వికారాబాద్ అనంతగిరి ఏరియాలో పుట్టిన ఈసావాగు ( ఈసి వాగు)సుమారు 70 కిలోమీటర్లు ప్రవహించి శంషాబాద్ మండలలో ప్రవేశించిన అనంతరం పంట పొలాలను ముంచెత్తుతున్నది. సుదూరం నుంచి పారుతున్న వాగు ఇక్కడ ఎందుకు పంట పొలాలను ముంచేత్తుతుందని విషయాన్ని అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.ప్రతి ఏటా పంటలు వేసిన రైతులు వరదలు తాకిడి గుర్రై లక్షల రూపాయలు నష్టపోతున్నారు. వరదలకు గల కారణాలను అధికారులు గుర్తించి ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక పంపిన పాపాన పోలేదు.ఇది షరా మామూలే అనే రీతిలో అధికారులు వ్యవహరిస్తున్నారు.

శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం, కేబి దొడ్డి సుల్తాన్ పల్లి, మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామ పొలాలను వర్షాకాలంలో తరచూ ఈసీ వాగు ఉధృతంగా ప్రవహించి వందల ఎకరాల పంటలను నాశనం చేస్తున్నది. సుమారు 198 మీటర్ల వెడల్పు ఉండాల్సిన ఈసీ వాగు ఈ గ్రామాల పరిధిలో 20 మీటర్ల వెడల్పు కంటే తక్కువగా ఉంది పూడిక పేరుకుపోవడం వల్ల పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరుతున్నది.

50 ఏళ్లతో ఒక్కసారి కూడా పూడిక తీయలే

ఈసా వాగు హిమాయత్ సాగర్ కు అత్యంత ప్రధానమైన వరద కాలువ.ఈ ప్రాంతం హిమాయత్ సాగర్ సమీపంలో పరివాహ ప్రాంతంగా ఉంటుంది.గడిచిన 50 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ వాగులో పూడిక తీయడం గాని వెడల్పు కోసం చర్యలు తీసుకోలేదు.దీంతో వెడల్పు పొడవు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది ఉపరితలం నుంచి వస్తున్న వరద ఉద్ధృతి కి ఈ వాగు తట్టుకోలేక పంటలను ముంచేత్తుతా ఉన్నది.

కేబి దొడ్డి గ్రామ సమీపంలోని మల్కారం రెవెన్యూలో ఈసీ వాగు పాయగా విడిపోయి మళ్ళీ ఈసీలో కలుస్తుంది. అయితే ఇక్కడ అంచమడుగు కాలువను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ తమకు అనుకూలంగా మార్చుకొని దాని ఇరువైపులా కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టింది. మల్కారం రెవెన్యూ లో పారుతున్న అంచమడుగు ఇరువైపులా కేబి దొడ్డి, అమడాపూర్ గ్రామాలు ఉన్నాయి.తరచూ వరదల బారిన పడే కేబి దొడ్డి గ్రామం ఈ అక్రమ వెంచర్ నిర్మాణం తర్వాత గ్రామం లోకి వరద నీరు రాకుండా అడ్డుకట్ట వేసినట్లయింది. సుదూర ప్రాంతాల నుంచి కొట్టుకు వచ్చే పాములు ఇతర విష జీవులు గ్రామంలోకి వచ్చేవని వరదల సమయంలో ప్రతి రోజూ మధ్యాహ్నం పూటనే 20 నుంచి 30 పాములను చంపే వాళ్ళమని వెంచర్ కారణంగా గ్రామం లో కీ వరద రాక తగ్గడం వల్ల ఊపిరి పీల్చుకున్నట్లు ఉందని స్థానికులు చెప్తున్నారు.

ఈ వాగు కుంచించుకు పోవడం వల్ల అమడాపూర్,కేబి దొడ్డి సుల్తాన్ పల్లి గ్రామాల పొలాల్లో వరద నీటికి వందల ఎకరాలు నీట మునుగుతున్నాయి. వాగులో చెట్లు మొలవడం పూడిక పేరుకు పోవడం ఇరువైపులా కబ్జాలు చేపట్టడం జరిగింది . ఈ వాగు పూర్వ స్థితి కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ నిర్మాణాలు చేపడితే హిమాయత్ సాగర్ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది.వాగు వరద ఉధృతి తట్టుకునేలా చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను కూడా నివారించాల్సిన అవసరం ఉన్నది.

### వాగు విస్తీర్ణం పెంచాలి

**జి.మల్లికార్జున్,కె బి దొడ్డి గ్రామస్తుడు.**

మా చిన్నప్పటి నుంచి ఈసీ వాగును చూస్తున్నాం.ప్రతి సంవత్సరం వస్తున్న ఈసీ వాగు లో వరద నీరు పట్టకపోతే పంట పొలాల్లోకి వస్తున్నది. ఇక్కడ వాగు వెడల్పు చేయడం పూడిక తీయడం ఎన్నడు జరగలేదు.దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు నష్టపోతున్నారు. వాగు ఎంత పొడవు , వెడల్పు ఉందో గుర్తించి దాన్ని పూర్వపు స్థితికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

### వాగు అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలి

**- నసీర్, కేబీ దొడ్డి గ్రామస్తుడు.**

ఈసీ వాగు,ఎంటేరు వాగు వరదల వల్ల స్థానిక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చాలా సార్లు వరదల తాకిడికి వల్ల మా గ్రామం లోకి నీళ్ళు, పాములు వచ్చేవి.గతంలో ఈ వాగు చాలా పెద్దగా ఉండేది.అప్పుడు నీళ్లు కాలువలో వెళ్లడం వల్ల చాలామంది రైతులు జొన్న పంట పండించే వారు.వాగు ప్రస్తుతం చాలా చిన్నగా మారింది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వాగు పూర్వం ఎలా ఉందో గుర్తించి దాని లోతు వెడల్పు చేయాలి. ఒకవేళ ప్రభుత్వ ముందుకు రాకపోతే రైతులకు పూడిక తీసుకోవడానికి అనుమతించాలని కోరుతున్నారు.

### ఆనవాళ్లు కోల్పోయిన ఎంటేరు వాగు..

మండల పరిధిలోని నానాజీపూర్, కాచారం మీదుగా ప్రవహిస్తూ సుల్తాన్ పల్లి గ్రామ పొలాల నుంచి పారుకుంటూ ఈసీ వాగు లో కలుస్తుంది.అయితే సుల్తాన్ పల్లి లో ప్రవహిస్తున్న ఎంటేరు వాగు ఆనవాళ్లు కోల్పోయింది.వరద వచ్చినప్పుడు ఈసి, ఎంటేరు వాగుల కారణంగా సుల్తాన్ పల్లి గ్రామ పంట పొలాలు నీట మునుగుతున్నాయి . ఈ రెండు వాగులు కలిసి పంటపొలాలను తరుచూ ముంచెత్తుతున్నాయి.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..

ప్రజావినికిడి,(కేశంపేట):

గురువారం రోజు మండల బిజేపి పార్టీ అధ్యక్షులు రొల్లు రఘురాం ముఖ్య అతిథిగా సభ్యత్వ నమోదు మండల కో కన్వీనర్ కరేడ్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట మండలం పుట్టోని గూడ గ్రామంలో బూత్ నం148 లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొల్లు రఘురాం గౌడ్ మాట్లాడుతూ,గత పది సంవత్సరాలు నుంచి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో అద్భుతంగా పనిచేస్తూ వికసిత్ భారత్ దిశగా వడివడిగా అడుగులు వేస్తు అన్ని రంగాలలోనూ భారత్ ను ముందుకు నడిపిస్తున్న భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని అహర్నిశలు కృషి చేస్తుంది.అదేవిధంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో శ్రీలంక దేశం కావచ్చు బంగ్లాదేశ్ కావచ్చు వారి దేశ అధ్యక్షులను దేశం నుంచి వెలివేసే పరిస్థితి కల్పించబడింది. అదేవిధంగా పాకిస్తాన్ లాంటి దేశం అడుక్కుతినే స్థాయికి దిగజారింది. అటు ఆఫ్ఘనిస్తాన్



తాలిబాన్ లాంటి తీవ్రవాదుల పరిపాలనలోకి వెళ్లిపోయింది.నరేంద్ర మోడీ లాంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ప్రధాన మంత్రి గా అద్భుతమైన పరిపాలన అందిస్తూ దేశాన్ని దేశ ప్రజలను అక్కున చేర్చుకునీ కాపాడుకుంటూ వస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. భారతీయులంటే చులకనగా చూసిన పాశ్చాత్య దేశాలు ఈరోజు భారతీయులను గౌరవం గా చూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి కల్పించిన బిజెపి పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని భారత ఉన్నతిని భారత భవిష్యత్తును కోరుకునే బిజెపి పార్టీకి తమ మద్దతు తెలపాలని కోరడం జరిగింది.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పది తలల రావణాసురుని వలె ప్రతి దగ్గర కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా రాష్ట్రాలవారీగా విభజిస్తూ చివరికి భారతదేశాన్ని విదేశాల్లో కూడా చులకనగా మాట్లాడడం జరుగుతుంది.దేశం కోసం ధర్మం కోసం అనే పార్టీ సిద్ధాంతం తో ఉన్న భారతీయ జనతా పార్టీనీ ప్రజలంతా ఆదరించి సభ్యత్వం తీసుకోవాలని మండల ప్రజలను కోరడమైనది.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు లెంకపోతుల విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్ జి. బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్,మండల సోషల్ మీడియా కో కన్వీనర్ సట్లపల్లి మహేందర్ గౌడ్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు షాపురం శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్,పోతర్ల రవీందర్,పోతర్ల నరేష్,జంగా అవినాష్, సుమన్, పోతర్ల పురుషోత్తం, షాపురం నవీన్,తోకల చందు,పెద్దిని వినోద్,శివ తదితరులు హాజరయ్యారు. అనంతరం పలు వినాయక మండపాలలో పూజలో పాల్గొనడం జరిగింది.

# దుండిగల్ పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్..

## విజేతలకు బహుమతులు అందజేసిన మేడ్చల్ డిసిపి,ఏ సిపి,సిఐ

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మలోని జ్యోతి రావ్ పూలే క్రికెట్ స్టేడియంలో దుండిగల్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రండ్లీ పోలీసింగ్ లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ లో 12 జట్లు పాల్గొన్నాయి.ఈ టోర్నమెంట్ లో భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ టీమ్ విజయం సాధించగా.. గండిమైసమ్మ జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్రండ్లీ మ్యాచ్ లో భాగంగా కుత్బుల్లాపూర్ రిపోర్టర్స్ టీమ్ దుండిగల్ పోలీస్ టీమ్ ఆడిన మ్యాచ్ లో పోలీస్ టీమ్ విజయం సాధించింది. గెలుపొందిన విజేతలకు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి,ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ సిఐ సతీష్ హాజరై బహుమతులను అందజేశారు.మొదటి బహుమతి ట్రోఫితో పాటు 20 వేల నగదు, రన్నరప్ కు ట్రోఫితో పాటు పదివేల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, కుత్బుల్లాపూర్ రిపోర్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ గా ఉన్నవి ద్యుత్ కార్మికులకు ఇంప్లిమెంట్ రూల్స్ చేసి సమాన అవకాశం కల్పించాలి..

## కామరాజు..

ప్రజావినికిడి, (ముషీరాబాద్):




ఆర్టీజన్ గా పనిచేస్తున్న విద్యుత్ ప్రైవేట్ రంగ కార్మికులకు డిపార్ట్ మెంట్ ఇంప్లిమెంట్ రూల్స్ చేసి వారికి కూడా సమానమైన అవకాశం కల్పించాలని జనరల్ సెక్రటరీ రీజినల్ ఆఫీసర్ కామరాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముషీరాబాద్ లోని అజామాబాద్ డివిజనల్ ఇంజనీర్ సెంట్రల్ సర్కిల్ టు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాలను అమలు తెచ్చి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన చేశారు. గతంలో ఉన్న పాత పద్ధతులే ఉపయోగించాలని నూతన విధానాలను అమలు పరచకూడదని విద్యుత్ శాఖ మంత్రికి, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.పాత పద్ధతులను అనుసరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కామరాజు (జనరల్ సెక్రటరీ రీజినల్ ),జె. బాలరాజు, (జనరల్ సెక్రటరీ మెట్రో జోన్), ఏ. అంజయ్య (ప్రెసిడెంట్ రీజినల్ ), బి. శరత్ బాబు(సిటీ ప్రెసిడెంట్ )బాబు(అజామాబాద్ డివిజన్), రాజలింగం(అజామా బాద్ డివిజన్) తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కొట్టలేదని దళితులను బహిష్కరించడం సిగ్గుచేటు

## :మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రోజా రాణి..మండిపాటు..

ప్రజావినికిడి,(తూప్రాన్):

డప్పు కొట్టడానికి రావడం వీలుకాదు అన్నందుకు మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం గోతోజిగూడెం అనే గ్రామంలో పంచమి శంకరయ్య దళిత కుటుంబాన్ని వెలి వేయడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన సంఘటన అని తెలియజేస్తూ,ఈ ఘటనను మాదిగ హక్కుల దండోరా తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.గతంలో శంకరయ్య బతికి ఉన్నపుడు సంవత్సరాల తరబడి ఊరికి డప్పు కొట్టారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అయన మరణానంతరం వారి కుమారుడు కుటుంబ బాధ్యతల వల్ల కంపెనీలో పనికి పోతున్నాడు.చిన్న కుమారుడు జేఎన్టీయూ లో ఉన్నత విద్య ను అభ్యసిస్తున్నాడు. ఈ కారణాలు వల్ల వారు డప్పు కొట్టే పనిని చేయమని అన్నారు. ఈ కుటుంబం



చదువుకోవడాన్ని ఓర్వలెని కొద్దిమంది గ్రామ పెద్దలు వీరిపై కక్ష గట్టి వెలివేయడం. వీరితో ఎవరు మాట్లాడిన వారిని వెలివేస్తామని చెప్పడం.జరిమానా విదిస్తామనడం తీవ్రమైన నేరం.ఈ నేరానికి బాధ్యులైన గ్రామ పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ అలాగే ఎస్ పి ఈ గ్రామాన్ని సందర్శించి శంకరయ్య కుటుంబం మిగతావారిలాగా స్వేచ్ఛ గా జీవించే వాతావరణం కల్పించాలని కోరుతున్నాం.

స్థానిక ఎమ్మెల్యే అలాగే ఎంపిలు ఈ కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నాం.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సభ్య సమాజం అండగా నిలవాలని. ఈ ఘటనను ఖండిస్తూ..ఈ కుటుంబానికి సంఘీబావాన్ని ప్రకటించాలని దళిత గిరిజన సంఘాలు, బలహీన వర్గాల సంఘాలు, మేదావులను కోరుతున్నాము అని రోజా రాణి అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వినాయకునికి ప్రత్యేక పూజలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుధాకర్, ప్రదీప్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సత్తిరెడ్డి, వెంకటేష్ ,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు నవీన్,రాంచందర్ నాయక్,గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి శ్రీరామరక్ష "ఎల్ఓసి"



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 128 – చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన బాలుడు టి.చందు తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించగా గురువారం కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ బాధితులకు రెండు లక్షల రూపాయల ఎల్వోసి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ రావ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేపీ.వెంకటేష్ గౌడ్, బసవరాజు,ప్రభాకర్ గుప్తా, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి,కుమార్ యాదవ్,నరసింహ యాదవ్,వెంకటేష్ యాదవ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్ లోనే నిర్వహించాలి..

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్....





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): సీపీఐ చేసిన అనేక పోరాటాల వల్ల మెడికల్ కాలేజ్ ను కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది, కానీ ఇక్కడ మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం భవనం లేదని నేడు ఇతర ప్రాంతాలో మన పేరుతో నిర్వహించడం దురదృష్టకరమని కావున వెంటనే స్థానిక శాసనసభ్యుడు వివేకానంద మెడికల్ కాలేజ్ మన ప్రాంతంలో నే ఉండేలా చర్యలు చెప్పట్టాలని డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోనే మెడికల్ కాలేజ్ సాధన కొరకు అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు.అధికారంలో ఉన్న నాయకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల గతంలో జగతగిరిగుట్ట కు మంజూరు ఐన ఎస్సీ,ఎస్టీ గురుకుల విద్యాలయం తరలిపోవడం,మళ్ళీ ఇప్పుడు మెడికల్ కాలేజ్ పోవడం జరిగిందని ఇప్పటికైనా అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ప్రజల సంక్షేమం కోసంపనిచేయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్,ప్రజానాట్యమండలి జిల్లా, మండల అధ్యక్షుడు ప్రవీణ్,బాబు,కార్యదర్శి భాస్కర్,మండల కోశాధికారి సదానంద్, కార్యదర్శి సహదేవరెడ్డి, సీపీఐ నాయకులు డప్పు రామస్వామి,సామెల్,ఇమామ్, ప్రభాకర్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కె.యం.ప్రతాప్



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద,వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, కోశాధికారి పోతురాజు మహేందర్ కుమార్,నక్క ఫనింద్ర రాజు,గన్నబోయిన నర్సింగరావు,సురేష్, హర్ష,గుడ్డి శ్రీనివాస్, అన్నదాన దాత ఉప్పల భాస్కర్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించి తెలంగాణ ప్రజల ఆర్థిక సహాయం కోసం 1000 కోట్లు విడుదల చేయాలి.

### సిపిఐ ధర్నా లో జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్..






ప్రజావినికిడి,(శంషాబాద్): భారీ వర్షాలకు అనేక రకాల నష్టపోయిన తెలంగాణ ప్రాంతానికి తక్షణమే 1000 కోట్లు కేటాయించాలని తెలంగాణను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశాడు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి 1000 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారంరోజు శంషాబాద్ లో సిపిఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడారు భారీ వర్షాలకు ఇంట్లో నేలమట్టం అయ్యాయని రోడ్లు ధ్వంసం అయ్యాయని చెరువులు కుంటలు కొన్నిచోట్ల తెగిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అని వీటన్నిటిని తట్టుకొని తెలంగాణ నిలబడాలి అంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే సహాయం కింద ?1000 కోట్లు కేటాయించాలని ఆయన మరోసారి డిమాండ్ చేశాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా కమిటీని తీసుకొచ్చి చెరువులు కుంటలను కాపాడడే ప్రయత్నం చేస్తున్నందుకు అభినందన నియమని కానీ ఇది రాజకీయ కుట్రగా కాకుండా అక్రమ దారుల నుండి చెరువులను కుంటలను కాపాడాలని ఆయన హితవు పలికారుసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోచు రవీంద్ర చారి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశాడు ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవాలి కానీ ఆరు గ్యారెంటీలు అమలు గాకుండా ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఎట్లా అంటారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వెయ్యి కోట్లు జాతీయోత్పత్తి కింద రాబట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు ఈ ఈ నిరసన ధర్నా కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అధ్యక్షత వహించి ధర్నాను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏం డి ఫై మీద కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ ఎం ప్రభు లింగం ఎం శ్రీను బాతరాజు నరసింహ ఆర్ యాదగిరి నీలమ్మ జిల్లా సమితి సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి దత్తు నాయక్ కే చందు యాదవ్ హరి సింగ్ నాయక్ రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కే వెంకటస్వామి సత్తిరెడ్డి పి సుధీర్ కే శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం పవన్ వంశీ వర్ధన్ రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ చౌరస్తాలో సభ్యత్వ నమోదు..

### కార్యక్రమానికి హాజరైనమాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్... మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్...







ప్రజావినికిడి,(నాగోల్): గురువారం రోజు నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ చౌరస్తా లో జరిగిన సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజీవ్ చంద్రశేఖర్ అలాగే మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేంధర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి తో పాల్గొన్న నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బిజెపికి మరింత బలాన్ని ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు–2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అని తెలియజేశారు.అభివృద్ధి,ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పని చేసే బిజెపికి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి,పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరడం ప్రతి బీజేపీ నాయకుల, కార్యకర్తల బాధ్యత అని ఈ సందర్భంగా అన్నారు.సబ్ కా సాత్,సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ వికసిత భారత్ లో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవకాశం అని గుర్తుంచుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,మహిళ నాయకులు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో పలు వినాయక మండపాలలో పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్స్,బచ్చుల నర్సిములు,ఈశ్వర్ రాజు, శ్రీనివాస్ గౌడ్, జిటి శ్రీను, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రఘునాథ్ యాదవ్,చీపురి రవి,అశోక్ కాలనీ పెద్దలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22,23 తేదీలలో కొత్తగూడెంలో ఆటో క్యాబ్‌బిప్రైవేట్ మోటార్స్ 3వ మహాసభను జయప్రదం చేయండి..



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్): తెలంగాణ రాష్ట్ర ఆటో క్యాబ్‌బిప్రైవేట్ మోటార్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 22,23 తేదీలలో కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నారాయణగూడలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేల రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేట్ హైదరాబాదులో 20వేల కొత్త ఆటో పర్మిట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆటోలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వాన్ని చెల్లించి యాక్సిడెంట్ యాక్సిడెంట్ బీమా 10 లక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆటో క్యాబ్ మీటర్ చార్టులను వెంటనే పెంచి ఓలా,ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టు వీలర్ వెహికల్స్ ను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# పెంజర్ల అనంత పద్మనాభ స్వామిని

## దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధా..

**ఘన స్వాగతం పలికిన ఆలయ పాలక మండలి చైర్మన్ బెజవాడ అనితారెడ్డి..**

**హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి..**



ప్రజావినికిడి,(కొత్తూరు):కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అత్యంత మహిమాన్విత శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధా దర్శించుకున్నారు.గురువారం పద్మనాభ స్వామి ఆలయానికి చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధా,షాద్ నగర్ జడ్జ్ సూరత్ సింగ్ కి ఆలయ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,ఆలయఅర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.న్యాయమూర్తి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**అనంతపద్మనాభ స్వామిని దర్శించుకోవడం వల్ల మనసుకు ఎంతో ప్రశాంతత లభించింది: హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధా..**

పెంజర్ల అనంత పద్మనాభ స్వామిని దర్శించుకోవడం వల్ల మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరిందని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుధ అన్నారు.ఆలయాన్ని ఎంతో సుందరంగా నిర్మించారని కితాబునిచ్చారు.అంతేకాకుండా ఆలయంలో పచ్చదనం,పరిశుభ్రత బాగున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీఐ నరసింహారావు,ఎస్సై శ్రీనివాసు,ఆలయ కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టప్రకారం మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు చేపట్టండి : హైకోర్టు

హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్ల బదిలీలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఇందుకు తుది సీనియారిటీ జాబితా రూపొందించాలని, అర్హత పాయింట్లను కేటాయించాలని స్పష్టం చేసింది. గతేడాది జూలై 3న పాఠశాల విద్యా శాఖ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలు 2018లో ప్రభుత్వం ఇచ్చిన జీవో 81కు విరుద్ధంగా ఉన్నాయంటూ జనగాం జిల్లా ఘన్‌పూర్ మోడల్ స్కూల్‌కు చెందిన 15 మంది ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ మార్గదర్శకాల మేరకు బదిలీలు చేపట్టాలని పాఠశాల విద్యా శాఖ కమిషనర్, మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

# టీజీ బీపాస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్**



హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ వెరిఫికేషన్ సిస్టమ్ (టీజీ బీపాస్) దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ అధికారులను ఆదేశించారు.లేఅవుట్, భవన నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా నిర్ణీత గడువులో అనుమతులిచ్చే టీజీ బీపాస్ దరఖాస్తుల పరిష్కార పురోగతిపై గురువారం సచివాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుతో జత చేయాల్సిన డాక్యుమెంట్లు తక్కువగా ఉంటే ఆ విషయాన్ని వారికి తెలియజేసి సవరించాలని సూచించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ టీఎస్ బీపాస్ కింద హెచ్ఎమ్డీఏ, జీహెచ్ఎమ్సీలకు వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రగతిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి శనివారం టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీటీసీపీ దేవేందర్ రెడ్డి, హెచ్ఎమ్డీఏ ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, రాజేంద్రప్రసాద్ నాయక్, జీహెచ్ఎమ్సీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదంపతులు.!

**-ఇది మర్యాదపూర్వక భేటీ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి.**



అమరావతి సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ ఏపీ రాజధాని అమరావతి విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఉత్తమ్ కుమార్ దంపతులకు చంద్రబాబు హార్దికస్వాగతం పలికారు. అనంతరం, పలు అంశాలపై వారు ముచ్చటించుకున్నారు.ఈ భేటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇవాళ తన భార్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి చంద్రబాబుతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇది మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం పట్ల, నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం పట్ల చంద్రబాబును అభినందించానని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# నాగోల్ గవర్నమెంట్ హైస్కూల్ లో ఎస్ జి ఎఫ్ ఉప్పల్ జోనల్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్..








ప్రజావినికిడి,(నాగోల్):
గురువారం రోజు నాగోల్ డివిజన్ లోని నాగోల్ గవర్నమెంట్ హైస్కూల్ లో ఎస్ జిఎఫ్ ఉప్పల్ జోనల్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయి. క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిజానికి,పిల్లలకి ప్లేగ్రౌండ్ కు అలవాటు చేయడం ఎంతో మంచిది. ఆరోగ్యకరంగా మీ పిల్లలు ఎదగాలని మీరనుకుంటే కచ్చితంగా మీ పిల్లలకు క్రీడలను అలవాటు చేయాలి.ఈ తరం పిల్లలు ఒబేసిటీతో బాధపడుతున్నారన్న విషయం తెలిసిందే. అటువంటి సమస్యలను అధిగమించాలంటే కచ్చితంగా పిల్లలకు క్రీడలలో పాల్గొనే అలవాటు చేయాలి. పిల్లలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయి. తల్లితండ్రులుగా, పిల్లలకు స్పోర్ట్స్ వల్ల కలిగే ప్రయోజనాలని మీరు తప్పక తెలుసుకోవాలి.మీ పిల్లలని ఆటలకు దూరంగా ఉంచడమంటే వారిని అందమైన బాల్యం నుంచి దూరంగా ఉంచడమేనని అర్థం చేసుకోండి..అనంతరం క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ యాదయ్య,ఉప్పల శ్రీనివాస్ గుప్త, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి ఉపాధ్యాయులు, క్రీడలో పాల్గొనే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..

## కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఉప్పల..





ప్రజావినికిడి,(నాగోల్):
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.
నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 68th ఎస్ జి ఎఫ్ ఉప్పల్ జోన్ లెవల్ కబడ్డీ టోర్నమెంట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.
క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం,ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయి అని ఆయన అన్నారు క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా పాలసీని



అమలు చేసి క్రీడల్లో రాణించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు అని క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.33 జిల్లా కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాము అని .కబడ్డీ పోటీల్లో వివిధ పాఠశాలల నుండి 128 టీంలు పాల్గొన్నాయి అని ఆయన అన్నారు.క్రీడల్లో రాణించిన వారిని మండల స్థాయి నుండి విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారు అని ఆయన అన్నారు. క్రీడారంగం నుంచి నేర్చుకున్న పాఠాలు ఎవరినైనా జీవితంలో ముందుకు తీసుకెళ్తాయి.నిజానికి క్రీడలు,జీవితానికి అండగా నిలిచే సిసలైన వ్యవస్థ" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డి సి తిపర్తి యాదయ్య , నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ ఎం ఈ ఒ రామ రావు, హెడ్ మాస్టర్ లక్ష్మి దేవి,ఐవిఎఫ్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్, ఎన్ ఓఎస్ ఎ ప్రెసిడెంట్ కన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ , శ్రీనివాస్ రెడ్డి పల్లె లింగం గౌడ్, మహేశ్వర్ గుప్త, వెంకట్ రెడ్డి, మహేందర్ సాయి బాబా గౌడ్,కర్ణకర్, పద్మావతి విమల రవి కుమార్ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# సెల్లార్లకు సెలవు?

## స్వస్తి పలికేందుకు సర్కారు యోచన

**హైదరాబాద్ అధికారుల సరికొత్త ఆలోచన**

**మల్టీ లెవల్ బిల్డింగ్స్‌లో పార్కింగ్ సమస్య**

**స్టిల్ట్‌లను నిర్మించేందుకు సన్నాహాలు**

**ఓకే చెప్పిన టౌన్‌ప్లానింగ్ డిపార్ట్‌మెంట్**


**వ్యాపార సముదాయాల్లో మాత్రం**

**ఇంట్రెస్ట్ చూపడం లేదు**

**చట్టంలో సవరణలు చేస్తేనే**

**సాధ్యమవుతుందనే అభిప్రాయం**

**మేథోమథనం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం**





హైదరాబాద్ సెప్టెంబర్ 12,ప్రజావినికిడి:
మల్టీ లెవల్ బిల్డింగ్స్‌లో వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసే సెల్లార్ల నిర్మాణాలకు స్వస్తి పలికాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. సెల్లార్లపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండటంతో పాటు, వర్షపు నీరు చేరి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాల సమయంలోనూ సెల్లార్లలో నిలిచిన నీటిని మోటార్లతో తోడాల్సి వస్తోంది. చాలా లోతు తవ్వకాలతో వచ్చే మట్టితోనూ సమస్యగా ఉంది. ఇళ్ల నిర్మాణ ఖర్చు పెరుగుదలకు కూడా సెల్లార్లూ కారణమవుతున్నాయి. బహుళ అంతస్తుల నిర్మాణాల్లో ప్రస్తుతం అయిదారు సెల్లార్ల వరకు అనుమతిస్తున్నారు. ఇక.. హైదరాబాద్‌లో భూకంప ప్రభావిత ప్రాంతాల (సెసిమిక్ జోన్స్)ను కూడా సర్కార్? గతంలోనే గుర్తించింది.
కాగా, సెసిమిక్ జోన్స్ పరిధిలో సెల్లార్ల నిర్మాణాలు చాలా ప్రమాదకరమని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు సెల్లార్లనే అనుమతించకపోతే వీటన్నింటికీ పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంశంలో చట్టబద్ధత తీసుకొచ్చి, పురపాలక చట్టంలోని భవన నిర్మాణ అనుమతుల నిబంధనలను సవరించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. భవనాల్లో పార్కింగ్?కు సెల్లార్ల స్థానంలో స్టిల్ట్?లను (భూమి నుంచే పార్కింగ్ కోసం నిర్మాణం చేపట్టడం) చేపట్టాలని అధికారులు సరికొత్త నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనికోసం డిజైన్?లో సవరణలు చేస్తున్నట్టు సమాచారం. ఎన్ని అంతస్తులైనా స్టిల్ట్ నిర్మాణాలకు అనుమతులివ్వొచ్చనే భావన అధికారుల నుంచి వ్యక్తం అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాణ ఎత్తులో వెసులుబాటు కల్పించాలనేది కూడా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్టిల్ట్ తరహా నిర్మాణాలను అనుమతించినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు. రెండు నుంచి మూడు స్టిల్టుల వరకు అనుమతిస్తున్నారని, ఇళ్ల నిర్మాణదారుల నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. అయితే.. వాణిజ్య భవనాల నిర్మాణదారులు వీటిపై ఆసక్తి చూపటం లేదని తెలుస్తోంది. వాణిజ్య నిర్మాణాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు చాలా డిమాండ్? ఉంటుంది. ఆ స్థానంలో పార్కింగ్ సదుపాయం కల్పిస్తే నష్టపోతామన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు చట్టంలో సవరణలు చేస్తేనే దీని అమలు సాధ్యమవుతుందని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన ఈ మేధోమథనం త్వరలో కొలిక్కి వస్తుందని సమాచారం.

# దేవర మూవీ సెన్సార్ పూర్తి

## 2 గంటల 57 నిమిషాల 58 సెకన్ల రన్‌టైమ్





ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన చిత్రం 'దేవర'. పార్ట్ 1 ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. నిడివి: 2 గంటల 57 నిమిషాల 58 సెకన్లు. ఇటీవల బాక్సాఫీసు ముందుకొచ్చిన పలు చిత్రాల నిడివి దాదాపు 3 గంటలు ఉండటం గమనార్హం. కంటెంట్ బాగుంటే రన్‌టైమ్ ఎంతున్నా ప్రేక్షకుల ఆదరణ దక్కుతుందనే విషయాన్ని 'కల్కి' (180.56 నిమిషాలు), 'సరిపోదా శనివారం' (2: 50 గంటలు)లాంటి చిత్రాలు మరోసారి నిరూపించాయి. 'జనతా గ్యారేజ్' తర్వాత ఎన్టీఆర్- కొరటాల శివ కాంబోలో తెరకెక్కిన సినిమా కావడంతో ముందు నుంచీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విజువల్స్ అద్భుతంగా ఉంటాయని, చివరి 40 నిమిషాలు సినిమాలో హైలైట్ అంటూ ముంబయిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ అంచనాలు రెట్టింపు చేశారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నార్త్ అమెరికాలో అత్యంత వేగంగా టికెట్ల ప్రీ సేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచిన సంగతి తెలిసిందే. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది.

# రాజమౌళి సినిమాతోనే హిందీలోకి మహేశ్ ?



మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ˘ర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందనున్న సంగతి తెలిసిందే. 'ఎస్ఎస్ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను పాన్ ఇండియా సినిమాగా తీసుకు రాబోతున్నారు. దీంతో ఈ సినిమాతోనే నేరుగా హిందీలో అడుగు పెట్టాలని నటుడు మహేశ్ బాబు భావిస్తున్నట్లు సమాచారం. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన సినిమాల విషయంలో మహేశ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. రాజమౌళి ప్రాజెక్ట్‌తో మహేశ్ పాన్ వరల్డ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో బాలీవుడ్ వెండితెరపై ఈ సినిమాతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరించాలని ఆయన ఫిక్స్ అయ్యారట. అందుకే 'ఎస్ఎస్ఎంబి29' విడుదలయ్యే వరకు తన గత చిత్రాలను హిందీలోకి డబ్ చేసి థియేటర్లలో రిలీజ్ చేయొద్దని నిర్మాతలను కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మహేశ్ నేరుగా ఏ హిందీ సినిమాలోనూ నటించలేదు. దీంతో బాలీవుడ్‌లో ఇదే తన తొలి చిత్రమవుతుందని ఆసక్తిగా ఉన్నారు. అందుకే అక్కడి ఆడియన్స్‌ను అలరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను ప్రకటించినప్పటి నుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. పండగలకు, మూవీ యూనిట్‌లో వాళ్ల పుట్టిన రోజులకు దీని నుంచి ఏమైనా అప్‌డేట్ ఇస్తారేమో అని ఆశపడ్డారు. అయితే రాజమౌళి మాత్రం సినిమాకు సంబంధించిన ఏ విషయాన్ని బయటకు రానీయకుండా జాగ్రత్త పడుతున్నారు. సినిమాలో ప్రతి సన్నివేశం పర్‌ఫెక్ట్‌గా వచ్చేంతవరకూ విశ్రమించని జక్కన్న.. ఈ ప్రాజెక్ట్ విషయంలో మరింత శ్రద్ధపెట్టారట. 'ఆర్ఆర్ఆర్' తర్వాత తెరకెక్కిస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రతిదాన్ని ప్లాన్ చేస్తున్నారు. అందుకే ప్రీ ప్రొడక్షన్ పనులను కూడా దగ్గరుండి చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. లోకేషన్స్, నటీనటుల ఎంపిక తదితర విషయాల్లో ఆయన ఎక్కడా రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ కారణంతోనే సినిమా అప్‌డేట్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉందని టాక్. ఈ ఏడాది చివరి నాటికి సినిమాకు సంబంధించిన పనులు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కొత్త సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక అప్‌డేట్ వెలువడుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. తన సినిమాల గురించి ప్రెస్ మీట్ పెట్టి అప్‌డేట్స్ ఇవ్వడం రాజమౌళికి అలవాటు. మహేశ్ మూవీ విషయంలోనూ ఇదే పద్ధతిని అనుసరించాలని భావిస్తున్నారు.





నెపోటిజం ఈ పదం సినిమా రంగంలో ఎక్కువగా వినిపిస్తుంటుంది. తమ సినిమా ప్రచారంలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నటులకు తరచూ దానిపై ప్రశ్న ఎదురవుతుంటుంది. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ దీనిపై స్పందించారు. ఎలాంటి సినీనేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, తన కెరీర్‌లో నెపోటిజం కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపారు. ఏ విషయం గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడే రకుల్.. బంధుప్రీతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పరిశ్రమలో నెపోటిజం ఉన్నమాట వాస్తవం. నేను దీని కారణంగా అవకాశాలు కోల్పోయాను. అవి నాకు దక్కలేదని బాధ పడలేదు. ఆ సినిమాలు నన్ను ఉద్దేశించినవి కాదని ముందుకుసాగాను. నా తండ్రి సైన్యంలో పనిచేసేవారు. ఆయన సలహాలు, అనుభవం నాకు ఎన్నో నేర్పాయి. చిన్నచిన్న వాటి గురించి ఆలోచించను. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం' అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు.

# సినిమా రంగంలో నెపోటిజం.. నిజమేనంటున్న రకుల్

# ఎమ్మీ వేదికపై సందడి చేయనున్న తొలి భారతీయుడు..




సినీ ఇండస్ట్రీలో అవార్డులు అంటే ఎటువంటి క్రేజ్ ఉందో అందరికీ తెలుసు. ఎన్నో పేర్ల మీద వచ్చే ఈ అవార్డులు పలు విభాగాలలో సినీ సెలబ్రిటీలకు అందిస్తారు. అన్ని అవార్డులు ఒకేతయితే ఎమ్మీస్ అవార్డ్స్ కి ఉన్న ప్రత్యేకత మరొక ఎత్తు. అయితే ఈసారి జరగబోయే ఈ అవార్డు ఫంక్షన్ లో మరొక ప్రత్యేకత ఉంది.. అదేమిటంటే తొలిసారిగా ఒక భారతీయుడు ఈ అవార్డు ఫంక్షన్ కి పోస్ట్ గా వ్యవహరించబోతున్నాడు. ఇండియన్ స్టాండప్ కమెడియన్ గా తన కెరీర్ మొదలుపెట్టి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 2024 ఇంటర్నేషనల్ ఎమ్మీకు హెూస్ట్ గా మారాడు వీర్. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఇతని గురించే చర్చిస్తోంది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ఈవెంట్ కు ఆతిథ్యం ఇవ్వనున్న తొలి భారతీయుడిగా వీర్ పేరు మారుమోగుతోంది. ఎమ్మీ అవార్డులు ఈసారి నవంబర్లో న్యూయార్క్ వేదికగా అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ఈ అవకాశం పై స్పందించిన వీర్..ఇటువంటి ఛాన్స్ దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నాడు. ఇక సోషల్ మీడియాలో ఇతనికి ఎంతోమంది అభినందనలు తెలియజేశారు. వీటిపై స్పందిస్తూ'మీరు కురిపిస్తున్న ఈ అభిమానానికి ఎంతో గౌరవంగా భావిస్తున్నాను..'అంటూ పోస్ట్ పెట్టాడు. వీర్.. అదేనండి వీర్ దాస్ తన కెరీర్ ను ఒక స్టాండ్ కమెడియన్ గా ప్రారంభించి మెల్లిగా నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.. అతను స్వదేశంలోనే కాకుండా విదేశా వేదికలపై కూడా పలు ప్రదర్శనలు ఇచ్చాడు.'ఢిల్లీ బెల్లీ', 'గో గోవా గాన్','బద్మాష్ కంపెనీ'వంటి హిందీ చిత్రాల ద్వారా తన కామెడీతో ,మంచి పర్ఫామెన్స్ తో ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాడు. 'వీర్ దాస్: అబ్రాడ్ అండర్‌స్టాండింగ్' , ' వీర్ దాస్: ఫర్ ఇండియా', 'ల్యాండింగ్' వంటి నెట్‌ఫ్లిక్స్ కామెడీ స్పెషల్స్ అతనికి అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకువచ్చాయి. 2023లో 'వీర్ దాస్: ల్యాండింగ్' అనే వెబ్ షోలో అతని కామెడీ కి ఎమ్మీ అవార్డు కూడా వచ్చింది. దీంతో ఎమ్మీ అవార్డును అందుకున్న మొదటి భారతీయ కమెడియన్గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదిగో ఇప్పుడు వీటన్నిటి పుణ్యమా అంటూ గత సంవత్సరం ఏ అవార్డు అయితే అందుకున్నాడు ఇప్పుడు ఈ ఇయర్ అదే అవార్డు ఫంక్షన్ కి పోస్ట్ గా వెళ్తున్నాడు.

# గీతరచయిత గురుచరణ్ కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం. ప్రముఖ తెలుగు సినీ గీత రచయిత గురుచరణ్ (77) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక గురుచరణ్ మరణవార్త తెలుసుకున్న సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి లోనైంది. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు.గురుచరణ్ అసలు పేరు మానాపురపు రాజేంద్రప్రసాద్. ప్రముఖ దర్శకుడు మానాపురపు అప్పారావు, నటి ఎంఆర్ తిలకం దంపతుల కుమారుడు ఇతను. గురుచరణ్‌కు చిన్ననాటి నుంచే సినిమా పాటలు రాయడం అంటే ఆసక్తి ఉండడంతో ఆత్రేయ దగ్గర శిష్యరికం చేశాడు. అనంతరం దాదాపు దాదాపు రెండు వందలకు పైగా సినిమా పాటలు రాశారు. రౌడీ గారి పెళ్లాం లోని బోయవాని వేటుకు గాయపడిన కోయిల, అల్లుడుగారు సినిమాలోని ముద్దబంతి నవ్వులో మూగబాసలు లాంటి పాటలు అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613